keratam.in www.digital.keratam.in

కెరటం

సోమవారం, 10 ఏప్రిల్ 2023 పేజీలు 08





# అన్నింటా వివక్షేనా?

**శామ్, ఏప్రిల్09(కెరటం ప్రతినిధి)**

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి చూసి ఓర్వలేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ లోక్ సభాపక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామ నాగేశ్వర రావు పేర్కొన్నారు. పాల్వంచలోని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో నామ నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వ పని తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రతి విషయంలోనూ కేంద్రం తెలంగాణా పట్ల వివక్షత ప్రదర్శిస్తోందని అన్నారు .విభజన హామీలను అమలు చేయడం లేదని, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు ఇవ్వకుండా కేంద్రం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. పార్లమెంట్ లోపల ఒక విధంగా బయట మరో విధంగా మాట్లాడుతున్నారని అన్నారు. తెలంగాణా ప్రజలంతా సర్వం గమనిస్తూనే ఉన్నారని, రాబోయే కాలంలో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.తెలంగాణకు కేంద్రం సహకరించకపోవడంతో సీఎం కేసీఆర్ రాష్ట్రానికి సంబంధించిన నిధులను వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల నుంచి టాక్స్ రూపంలో పెద్ద ఎత్తున వసూలు చేసి తిరిగి ఇచ్చేటప్పుడు చేతులు రావడం లేదని అన్నారు.దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పన్నుల రూపంలో 122 లక్షల కోట్లు వసూలు చేసిన కేంద్రం తిరిగి తెలంగాణాకు ఎంత ఇచ్చారని పార్లమెంట్లో అడిగితే వారి నుంచి సమాధానం లేదని అన్నారు. రాష్ట్రంలోని వెనుకబడిన జిల్లాలకు సంబంధించి మూడేళ్ళుగా రూ.450 కోట్లు చొప్పున రూ.1350 కోట్ల రూపాయలను కేంద్రం తెలంగాణకు చెల్లించకుండా ఎగవేసిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన తర్వాత రాష్ట్రం సస్యశ్యామలమైందన్నారు. అలాగే సీతారామ ప్రాజెక్టు పూర్తి అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లా మొత్తం సస్యశ్యామలం అవుతుందని తెలిపారు .రోడ్లను డీవోటీ పద్ధతిలో నిర్మిస్తూ ప్రజలపై భారం మోపుతున్నారని ధ్వజమెత్తారు. టోల్ టాక్స్ రూపంలో ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయడం వల్ల ప్రజలపై భారం పడుతుందని చెప్పారు. హైదరాబాద్ కు ప్రధానమంత్రి వచ్చి ఖమ్మం - దేవరపల్లి రోడ్డుకు శంకుస్థాపన చేశారని , తనకు పంపిన ఆహ్వానం లో తన పేరు కూడా లేదన్నారు. లోక్సభలో రోడ్ల గురించి పెద్ద ఎత్తున పోరాటం చేయడం జరిగిందని ,పలుమార్లు లేఖలు కూడా రాయడం జరిగిందన్నారు. ఇంకా చాలా రోడ్లు కేంద్రం వద్ద పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు.

- తెలంగాణాపై కేంద్రం కక్ష
- నిధులు, ప్రాజెక్టులు ఇవ్వకుండా అడ్డంకులు
- వెనుకబడిన జిల్లాకు రూ.1350 కోట్లు ఎగవేత
- తెలంగాణా గుండెకాయ లాంటి సింగరేణిపై కుట్ర
- సింగరేణిని ప్రాణాలు పణంగా పెట్టి కాపడుకుంటాం
- బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు
- విలేకరుల సమావేశంలో కేంద్రంపై నామా మండిపాటు
- పాల్గొన్న కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా, కంచర్ల, నల్లమల్ల, కొత్వాల

తెలంగాణకు గుండెకాయ లాంటి సింగరేణిపై కుట్ర..

లాభాల్లో నడుస్తున్న సింగరేణిని కావాలనే ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పడానికి కేంద్రం కుట్ర పన్నిందని నామ నాగేశ్వరరావు మండిపడ్డారు.తెలంగాణా కు గుండెకాయ లాంటి సింగరేణి ని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ పరం కానివ్వమని,అవసరమైతే ప్రాణాలు పణంగానైనా పెట్టి కాపాడుకుంటామన్నారు .కేంద్రం కుట్రలను తిప్పి కొడతామని నామ స్పష్టం చేశారు. పోరాటాల ద్వారా అడ్డుకుని తీరుతామని స్పష్టం చేశారు. నష్టాల్లో ఉన్న గనులను సింగరేణి కి అప్పగించాలని కోరుతున్నా కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. పార్లమెంటులో మెజారిటీ ఉంది కదా అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని, పదవులు ,అధికారం ,చివరికి మనం కూడా శాశ్వతం కాదని తెలిపారు. మంచిగా నడుస్తున్నటువంటి వైజాగ్ స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటు పరం చేయాలని కుట్ర పన్నారని బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని నామ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జెట్పీ వైస్ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, కొత్తగూడెం మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మర్ దామోదర్, టీపీసీ సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, దిశ సభ్యులు గుగులోత్ కృష్ణ, లగడపాటి రమేష్, సురేష్ గౌడ్, కుమారస్వామి, శేఖర్, భూపతి శ్రీనివాస్, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# వెల్లివెరిసిన అభిమానం..



- సంబురంగా రేగన్న జన్మదిన వేడుకలు
- కొత్తగూడెంలో రేగా యూత్ ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు
- పోతురాజు రవి ఆధ్వర్యంలో రక్తదానం.. అన్నదానం
- రక్తదానం చేసిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు కర్నే మురళి

## మానవ సేవే ..
# మాధవ సేవ

- అన్ని మతాలు ఏ ఒక్కరికి హాని తలపెట్టకుండా జీవించాలని చెప్తున్నాయి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్
- రామా టాకీస్ ఏరియా మజీద్‌లో ఏర్పాటు చేసిన విఫ్తార్ విందులో పాల్గొన్న కలెక్టర్

3

# మానవ సేవే ....మాధవ సేవ

- అన్ని మతాలు ఏ ఒక్కరికి హాని తలపెట్టకుండా జీవించాలని చెప్తున్నాయి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్
- రామా టాకీస్ ఏరియా మజీద్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న కలెక్టర్



**శామ్, ఏప్రిల్09(కెరటం ప్రతినిధి)**

మానవ సేవే.... మాధవ సేవయని... అన్ని మతాలు ఏ ఒక్కరికి హాని తలపెట్టకుండా జీవించాలని చెప్తున్నానయని జిల్లా కలెక్టర్ అనుదీప్ పేర్కొన్నారు. ఆదివారం కొత్తగూడెం పట్టణంలోని రామా టాకీస్ ఏరియా మజీద్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని నమాజ్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజులు పాటు ముస్లింలు కఠోరమైన ఉపవాసాలు పాటిస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరు ఉపవాసాలు పాటించి ఆకలి అంటే ఏమిటో అనుభవ పూర్వకంగా తెలుసుకుని సమాజం లోని బీదసాదల పట్ల సానుభూతి వహించడం నిజంగా హర్షనీయమని చెప్పారు.

సృష్టికర్త అయిన దేవుడు ఒక్కడే. మానవు లందరు ఆయన దాసులే. కనుక మనమంతా పరస్పరం సోదర భావంతో సత్యం, న్యాయం, ధర్మం తప్పకు పాటిస్తూ మంచి పనులు, దానధర్మ ములు చేస్తూ సహనశీలునిగా సమాజం హితం కోరే వారిగా మలిచే ఉపవాసాలు పాటిం చాలని చెప్పారు. స్వచ్ఛందంగా జకాత్ చెల్లించడం కూడా సమాజం లోని బీదసాదల అవసరాలు తీర్చడానికి ఖర్చు చేయడం కూడా చాలా అవసరమని చెప్పారు. ఈ సందర్భంగా మీరందరూ సత్ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని,






కులమతాలకు అతీతంగా అన్నదమ్ములలా జీవించాలి అని ఆకాంక్షించారు. కుటుంబం అన్ని వేళలా ఆరోగ్యంగా, ఆనందంగా సుఖ సంతోషాలతో జీవించాలని చెప్పారు. చిన్నతనంలో తన మిత్రులతో కలిసి మజీద్ కు వెళ్ళేవాడినని, ఈ పవిత్ర మాసంలో అలనాటి అనుభూతులు మరచి పోలేనివని చెప్పారు. రంజాన్ పండుగ రోజున మిత్రులతో కలిసి సేమ్యా, పాయసాలు ఎంతో ఇష్టంగా తేనే వాడినని ఆయన గుర్తు కలెక్టర్ గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సంజీవరావు, బ్రదర్ సిరాజ్, ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## నియంత పాలనకు చరమగీతం పాడుదాం..

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

**శామ్, ఏప్రిల్09(కెరటం ప్రతినిధి)**



రాష్ట్రంలో నియంత పాలనకు చరమగీతం పాడుదమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. ఆదివారం పార్టీ శ్రేణులతో పట్టణంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతోందని,రాష్ట్రాన్ని అనేక రకాలుగా దోచుకొంటోందని, విచ్చలవిడిగా బెల్ట్ షాపులను ప్రోత్సాహించడం వల్ల మద్యన్ని ఏరులై పారిస్తోందని విమర్శించారు.ప్రజలకు కనీస అవసరాలైన విద్య, వైద్యంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు.జనాభాలో 85 శాతం ఉన్న బహుజనుల హక్కులను,స్వేచ్ఛను అగ్రవర్ణ పాలకులు కాలరాస్తున్నరని బహుజనుల జీవితాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి,సామాజిక మార్పుతో రాజ్యాంగాన్ని పూర్తి స్థాయిలో అమలు పర్చాలంటే రాజ్యాధికారం ద్వారానే సాధ్యమని, అంబేద్కర్ ఆలోచన విధానంతో స్థాపించిన బహుజన్ సమాజ్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి, నాగుల రవికుమార్, సిద్దంకి మల్లేష్, పవన్ కళ్యాణ్, వంగా రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎర్లీ చైల్డ్‌హుడ్ భాగస్వామ్యుల కోసం వినూత్నమైన విద్యా బోధనా ఉపకరణాల ప్రదర్శన

**హైదరాబాద్, ఏప్రిల్09(కెరటం ప్రతినిధి)**

ఐపిటిటిఎ- ఇంటిగ్రేటెడ్ ప్రీస్కూల్ టీచర్స్ ట్రైనింగ్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక రోజు 'ఐపిటిటిఎ-ఫెస్ట్-10' ప్రదర్శనను భారత ప్రభుత్వం, స్కూల్ ఎడ్యుకేషన్, మాజీ సెక్రటరీ బీ నెక్సస్ ఆఫ్ గుడ్, వ్యవస్థాపక ఛైర్మన్, మరియు పెద్ద సంఖ్యలో విక్రయించబడిన 'నాట్ జస్ట్ ఏ సివిల్ సర్వెంట్' పుస్తక రచయిత, శ్రీ అనిల్ స్వరూప్, ఐఎఎస్(రిటైర్డ్), మాదాపూర్‌లోని స్టేట్ గ్యాలరీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్‌లో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఎర్లీ చైల్డ్‌హుడ్ ఎడ్యుకేషన్ నిపుణురాలు సుల్తానా మొయిద్ గౌరవ అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో. ఐపిటిటిఎ, డైరక్టర్, సోనాల్ ఆండ్ర్యూస్‌తోపాటు వివిధ స్కూళ్లకు చెందిన స్కూల్ ప్రిన్సిపాల్స్, టీచర్లు, ఉత్సుకత కలిగిన తల్లితండ్రులు ఎంతో ఆసక్తితో పాల్గొన్నారు.

ఐపిటిటిఎ-ఫెస్ట్ అనేది ప్రీ-ప్రైమరీ మరియు ప్రైమరీ టీచర్ల కోసం వినూత్న బోధనా ఉపకరణాల ప్రత్యేక ప్రదర్శన. టీచింగ్ ఎయిడ్స్ ప్రాథమికంగా పిల్లలకు అవసరమైన నైపుణ్యాలను గ్రహించడానికి, అభివృద్ధి చేయడానికి, సరదా అంశాల భావనలను అర్థం చేసుకోవడం ద్వారా కష్టతరమైన వాటిని నేర్చుకోవ డంలో సహాయపడతాయి. బోధనా ఉపకరణాలు తరగతి గదులను మరింత ఇంటరాక్టివ్‌గా చేస్తాయి, పిల్లలను మరింత శ్రద్ధగా మరియు పిల్లలు వారి పసిప్రాయంలో వారి మెదడు అభివృద్ధిని మెరుగుపరుస్తాయి. బోధనా ఉపకరణాలు బహుళార్ధసాధక ఉపయోగంతో స్వదేశీ మెటీరియల్‌తో తయారు చేయబడ్డాయి మరియు వివిధ స్థాయిలలో వాటిని ఉపయోగించుకోవచ్చు.

ఈ సందర్భంగా అనిల్ స్వరూప్, మాట్లాడుతూ, ఐపిటిటిఎ చేస్తున్న అద్భుత పనికి నేను చాలా సంతోషిస్తున్నాను. ఐపిటిటిఎ చేస్తున్న పని, ఈ దేశంలో పాఠశాల విద్యకు ఎంతో అవసరం. జాతీయ విద్యా విధానంలో తాజాగా గుర్తించిన విషయం ఏమిటంటే, పిల్లలు తమ ప్రారంభ సంవత్సరాల్లో వారి యొక్క మేధో అభివృద్ధి అనేది ఎంతో ముఖ్యమైనది, ఇంతకు ముందు దీనిని విస్మరించడం జరిగింది, కానీ ఇప్పుడు ఈ సమస్యపై దృష్టి పెడుతున్నారు. కానీ చాలా మంది చేయలేని పనిని ఐపిటిటిఎ వంటి సంస్థలు బోధనా సామర్థ్యం కలిగిన మరియు అత్యుత్తమ శిక్షణ పొందిన ఉపాధ్యాయులను అందిస్తూ ఆ పని చేస్తున్నందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. అయితే ఐపిటిటిఎ తన శిక్షణ ద్వారా ఏర్పాటు చేసిన నమూనా మరింత అభివృద్ధి చెందాలని మరియు ఇక్కడ ఇవ్వబడిన శిక్షణ నుండి మరింత మంది ఉపాధ్యాయులు ప్రయోజనం పొందాలనేది నా ఆశ మరియు కోరిక. భారతదేశంలో ఆలోచనలకు కొరత లేదు, కానీ ఆ ఆలోచన ఫలవంతం కావడానికి మరియు కొంత కాలం పాటు నిలదొక్కుకునేందుకు అనేక సవాళ్లను అధిగమించాల్సి ఉంటుంది మరియు అది చాలా కష్టమైన పని. కానీ ఇలాంటి అడ్డంకులు అన్నీ ఉన్నప్పటికీ మేము చేయగలమని, మీలాంటి వ్యక్తులు మాకు తెలియజేస్తూనే ఉంటారు. మీలాంటి కార్యనిర్వాహకులు మరియు అనుసంధా నకర్తలను కలవడానికి అదే స్ఫూర్తికి మూలం.





# వెల్లివెరిసిన అభిమానం..

- కొత్తగూడెంలో రేగా యూత్ ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు
- పోతురాజు రవి ఆధ్వర్యంలో రక్తదానం.. అన్నదానం
- రక్తదానం చేసిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు కర్నే మురళి

## సంబురంగా రేగన్న జన్మదిన వేడుకలు



**శామ్, ఏప్రిల్09(కెరటం ప్రతినిధి)**

మన్యంబిడ్డ.. మనసున్న మహారాజు.. జనహృదయ నేత.. పినపాక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పుట్టినరోజును పురస్కరించుకొని ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు కర్నే మురళి సారధ్యంలో రేగా యూత్ ఆధ్వర్యంలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. రేగా యూత్ ముఖ్యులు పోతురాజు రవి ఆయన బృందం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు 70 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు కర్నే మురళి కూడా రక్తదానం చేసి రేగా కాంతారావుపై ఉన్న అభిమానాన్ని చాటుకు న్నారు. దీంతోపాటు స్థానిక బస్టాండ్ సెంటర్లోని అమర వీరుల స్తూపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.



ఈ సందర్భంగా పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు కర్నే మురళి, పోతురాజు రవి మాట్లాడారు. పినపాక శాసనసభ్యులుగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఉన్న రేగా కాంతారావు ప్రజల సంక్షేమం కోసం అన్ని వర్గాల ప్రజలకు ఇలాంటి కష్టం వచ్చినా నేనున్నానంటూ అభయమిస్తున్నారని, నిస్వార్ధమైన సేవకు సాక్ష్యంగా నిలిచిపోయారని అన్నారు. రేగా పుట్టినరోజు వేడుకలను కొత్తగూడెంలో రేగా యూత్ అభిమానుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే రేగా మరిన్ని పదవులను అలంకరించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. సంపూర్ణ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో మరిన్ని పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. పినపాక నియోజకవర్గంలో రేగా గెలుపు కోసం రేగా యువ సైన్యం ఒక సైనికులుగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్కే అన్వర్, రేగా యూత్ సభ్యులు కొలిపాక సతీష్, లాలు శ్రావణ్, సందీప్, షారుక్ ,డిఎంబి మధు ,సునీల్ సోహెల్, హరి ,బుద్ధి ,రిచ్ ,జహీర్, గరం సాయి, డీజే నవీన్, జోషి ,పవన్, భవాని, సాయి, శివ, భార్గవ్ మనోజ్, తదితరులు పాల్గొన్నారు.






# పలు కుటుంబాలకు ఎంపీ నామ పరామర్శలు

**శామ్, ఏప్రిల్09(కెరటం ప్రతినిధి)**

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం కొత్తగూడెం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం పట్టణంలో పలు కుటుంబాలను పరామర్శించారు. లక్ష్మీదేవిపల్లి లోతు వాగులో కొట్టి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని, పెండ్యాల రుద్రకుమార్ కుటుంబాన్ని, లక్ష్మీదేవిపల్లిలో ఇటీవల మృతి చెందిన ఎలక్ట్రసిటీ రిటైర్డ్ ఏడీ సోమిశెట్టి దుర్గాప్రసాద్ కుటుంబాన్ని, సంధ్యానగర్‌లో తుమ్మల కోటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించారు. మేదర్ బస్తీలో ప్రముఖ వస్త్ర వ్యాపారి తాటిపల్లి విశ్వంబాబు, శంకర్ బాబు



కుటుంబాలను నామ పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నామ మృతుల చిత్ర పటాలకు పూలమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని నామ దైవాన్ని ప్రార్ధించారు. ఈ కార్యక్రమాల్లో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, కొత్తగూడెం జెట్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, టీపీసీ సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, దిశ సభ్యులు గుగులోత్ కృష్ణ, లగడపాటి రమేష్, సురేష్ గౌడ్, కుమారస్వామి, శేఖర్, భూపతి శ్రీనివాస్, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



# వెల్లువెత్తిన యువశక్తి

## రెండు రోజుల యంగ్ లీడర్స్ వర్క్ షాప్ విజయవంతం

- భారీ సంఖ్యలో హాజరైన రాష్ట్రంలో పలు ప్రాంతాల యువతరం
- సమాజంలో మరో కొత్తకోణం నేర్చుకున్నామని కితాబు
- యువతరాన్ని ఆలోచింపజేసిన రెండు రోజుల తరగతులు
- యువతరం బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారంటూ గడలకు కితాబు
- డాక్టర్ గడల శ్రీనివాసరావుకు ప్రశంసల వర్షం



**శామ్, ఏప్రిల్09(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్‌లో డాక్టర్ జి.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డా.శ్రీనివాసరావు గడల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి నిర్వహించిన "కొత్తగూడెం యువశక్తి - యంగ్ లీడర్స్ వర్క్ షాప్" గ్రాండ్ సక్సెస్ అయ్యింది. రెండు రోజుల పాటు నిర్వహించిన వర్క్‌షాప్‌నకు అశేష జనసద్రంగా కొత్తగూడెం యువత హాజరు అయ్యారు. రెండు రోజుల పాటు నిర్వహించిన యువశక్తి కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాతో ములుగు, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల నుండి యువత భారీ సంఖ్యలో హాజరయ్యారు. సమాజంలో మరో కొత్తకోణం నేర్చుకున్నామని.. యువతరాన్ని ఆలోచింపజేసిన రెండు రోజుల తరగతులు నిర్వహణ సాగిందని, యువతరం బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారంటూ డాక్టర్ జి.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డా.శ్రీనివాసరావు గడలకు యువతరం కితాబు ఇచ్చింది.



డాక్టర్ జి.ఎస్.ఆర్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డా.శ్రీనివాసరావు గడల

### ఆసక్తికరంగా సాగిన వర్క్‌షాప్..

రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణా తరగతుల్లో భాగంగా మొదటి రోజు లీడర్ షిప్ స్కిల్స్, ఎలా మాట్లాడాలి, పబ్లిక్ రిలేషన్స్ ఎలా పెంపొందించుకోవాలి, సోషల్ మీడియాని ఏ విధంగా మన ఎదుగుదలకు ఉపయోగించుకోవాలని అనే అంశాలపై ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ గంపా నాగేశ్వరరావుతో ఆయన బృందం యువతకు వివరించారు. వీటితో పాటుగా యువత లక్ష్యాలను ఎలా ఎంచుకోవాలని, ఎంచుకున్న వాటిని ఎలా చేరుకోవాలి, యువతరం కోర్ లీడర్స్‌తో ఎలా మసులుకోవాలి అనే అంశాలపై ఆలోచింపజేసేలా అవగాహన కల్పించారు. రెండో రోజు మన ప్రాంతంలో ఉన్న వారిని సంఘటితం చేయడంలో మెరుగు పరుచుకోవాల్సిన అంశాలు, సమాజ నిర్మాణంలో యువత పాత్ర అంశాన్ని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఎర్రబెల్లి రజనీకాంత్ ఎంతో అర్థవంతంగా వివరించారు. వీటితో పాటుగా సమయానుభావంగా మెసులుకోవడం, సమయాన్ని ఉపయోగించుకోవడం, సమాజంలో యువత పాత్ర వంటి అంశాలపై ఎంతో అద్భుతంగా వివరించారు.

### ఆలోచింపజేసిన వర్క్ షాప్..

డాక్టర్ జి.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల వర్క్ షాప్ యువతరాన్ని ఆలోచింపజేసింది. సాధారణంగా యువత రాజకీయాలంటే ఒక బురదగా.. మనకెందుకులే అని భావనతోనే ఉంటున్నారు. ఈ ఆలోచనా విధానాన్ని రెండు రోజుల శిక్షణా తరగతులు యువతరాన్ని రాజకీయ రంగం వైపు అడుగులు వేసేలా ఆలోచింపజేశారు గంపా నాగేశ్వరరావు బృందం. ఒక ఉద్యోగం చేస్తేనో... లేక సాయం చేస్తేనో దేశ భవిష్యత్తును మార్చే శక్తి ఉండబోదని.. కేవలం రాజ్యాధికారం... నాయకత్వం ద్వారానే అది సాధ్యమన్న మెసేజ్‌ను యువతరానికి అర్థం అయ్యే విధంగా వివరించారు. అంతేకాదు ఆపదలో ఆదుకున్న వారు దేవుడైతే ఆపద రాకుండా చూసుకునే వాడే నాయకుడన్న దాన్ని వివరించిన తీరు యువతరాన్ని ఆలోచింపజేసింది.

### భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుంది



మాది పాల్వంచ. పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్నాను. యువశక్తి కార్యక్రమం వల్ల నాకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే ఒక నిజమైన నాయకుడు ఎలా ఉండాలి.. తన చుట్టూ ఉండే వారికి ఎలా ఒక అండగా నిలబడాలి, ఎలా మాట్లాడాలి, ఎలా ఇతరులకు నేర్పించుకోవాలి అన్న అంశాలు చాలా చక్కగా వివరించారు. యువత జెండాలు మోసే వ్యక్తులుగా కాకుండా పాలించే స్థాయికి ఎదగాలన్న కసిని నింపారు. ఈ రెండు రోజుల కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి.

**- రోజా, పాల్వంచ**

### యువత ఎలా ఉండాలో నేర్పించారు



మాది పాల్వంచ. పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకామ్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాను. ప్రస్తుతం యువత ఎలా ఉండాలో ఈ యువశక్తి ప్రోగ్రాంలో నేర్చుకున్నాను. యువశక్తి అనే ప్రోగ్రాం జీవితంలో మనం ఎలా ఒక లీడర్‌గా ఎదగాలి.. ఎలా లీడర్‌షిప్ చేసుకోవాలి, మనం ఎదుగుతూనే మన చుట్టూ ఉన్న వారిని ఎలా లీడర్లుగా తయారు చేసుకోవాలన్న విషయాలు ఎంతో అర్థవంతంగా వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రత్యేకించి యువత కోసం నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది. మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తే మరింత ఉపయోగకరంగా ఉంటుంది.

**- బి.ప్రభాస్, పాల్వంచ**

### ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలి



ప్రస్తుతం రాజకీయాల్లోకి రావాలంటే యువత భయపడుతున్నారు. మనకెందుకులే... మనం చిన్నోళ్లం కదా.. రాజకీయాలకు డబ్బులు కావాలి కదా.. అన్ని మన దగ్గర ఎక్కడ ఉన్నాయి.. అని వెనకడుగు వేస్తున్నారు. కానీ రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ యువశక్తి కార్యక్రమం ద్వారా యువత రాజకీయాల్లోకి రావాలంటే ఉండాల్సిన అర్హతలు, పాటించాల్సిన విషయాలు వివరించిన తీరు అద్భుతంగా ఉంది. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే యువతకు ఎంతో ఉపయోగపడుతుంది.

**- సురేఖ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల**